




Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 73 | ఆదివారం 10 ఆగస్టు 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## చిన్నారులు, బ్రహ్మకుమారీలతో
# ప్రధాని రక్షాబంధన్ వేడుకలు

- ప్రధాని అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు
- ప్రధాని మోదీకి రాఖీలు కట్టి ఆప్యాయత పంచిన చిన్నారులు
- పిల్లలను ఆశీర్వదించి, వారితో సరదాగా గడిపిన ప్రధాని
- వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొని రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు - సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు ప్రధాని రాఖీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 9

సోదరసోదరీ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిన్నారుల ఆప్యాయతల మధ్య ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. శనివారం నాడు ఢిల్లీలోని తన అధికారిక

- మిగతా 2లో..

## పాఠశాలల్లో ద్విభాషా విధానం
# అమలుకు సిఫార్సు

- రాష్ట్ర ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించిన ఎస్ఈపీ కమిషన్



బెంగళూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 9

రాష్ట్ర పాఠశాలల్లో ద్విభాషా విధానం (కన్నడ మాతృభాష ం ఇంగ్లీష్) అమలు చేయాలని సిఫార్సు చేస్తూ రాష్ట్ర విద్యా విధాన కమిషన్ శుక్రవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తుది నివేదికను సమర్పించింది. ప్రొఫెసర్ సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలోని రాష్ట్ర విద్యా విధాన కమిషన్, పాఠశాల విద్య మరియు ఉన్నత విద్యపై రెండు వాల్యూమ్‌లతో కూడిన 2,197 పేజీల విద్యా విధాన నివేదికను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సమర్పించింది.

5వ తరగతి వరకు అన్ని బోర్డు పాఠశాలల్లో కన్నడను మాతృభాషగా బోధనా మాధ్యమంగా చేయడం, పాఠశాల విద్యలో 2౦8౦4 నిర్మాణాన్ని (ప్రీ-ప్రైమరీ - 2 సంవత్సరాలు, ప్రాథమిక - 8 సంవత్సరాలు మరియు మాధ్యమిక విద్య - 4 సంవత్సరాలు) అవలంబించడం, రాష్ట్రవ్యాప్తంగా స్వతంత్ర మాధ్యమిక విద్యను సార్వత్రికీకరించడం, వలస వచ్చిన పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు

- మిగతా 2లో..

## ట్రంప్ పేకమేడ
# కూలడం ఖాయం

- అమెరికన్ ఆర్థికవేత్త స్టీవ్ హాంకీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 9



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ వార్‌పై స్వదేశంలోనూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ సుంకాల వల్ల అమెరికా ప్రజలకే ఎక్కువ నష్టం వాటిల్లనుందనే ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. తాజాగా అమెరికా ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా ఇదేవిధమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

4లో

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

- గాంధీ సరోవర్ వద్ద ఓఆర్ఆర్‌పై నిర్మాణం
- బహుళ ప్రయోజనాలతో మూసీ పునరుజ్జీవం
- సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ - సూర్య వాస్తవం, ఆగస్టు 9

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనా లుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్‌పై

- మిగతా 2లో..





# రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

- రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం
- ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ

2లో




# 334 రాజకీయ పార్టీలపై వేటు

- ఈసీ కీలక నిర్ణయం
- దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు
- తెలంగాణ నుంచి 13 పార్టీలు డీలిస్ట్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 9

దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం..

- మిగతా 4లో..

## అల్లూరి మన్యం
# దశ దిశ మారుస్తా

- సిఎం చంద్రబాబు నాయుడు
- టాటా సంస్థతో అరుకు కాఫీ బ్రాండింగ్‌కు ఎంఒయు
- ఓయోకు టూరిజం హోమ్ స్టేలు
- అభివృద్ధి పేరిట 21 ఒప్పందాలకు శ్రీకారం
- జిఒ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామని ప్రకటన
- పాడేరులో ప్రభుత్వం ఆధ్వర్యాన ఆదివాసీ దినోత్సవం



పాడేరు - సూర్య వాస్తవం, ఆగస్టు 9

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగ ప్రోత్సాహం పేరిట ఏజెన్సీలో ప్రైవేటు కంపెనీలకు రాష్ట్ర

- మిగతా 4లో..

## నాతో ఏ సంబంధం
# లేకపోయినా...

- రాఖీ పండుగ రోజున షర్మిల భావోద్వేగం
- ప్రేమానురాగాలకు రక్షాబంధన్ ప్రతీక అన్న షర్మిల
- రాష్ట్రంలోని ప్రతి అన్న, తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షర్మిల
- వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకున్నారని భావోద్వేగం



2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# పీ4 ద్వారా పాఠశాలల అభివృద్ధి

- మంత్రి నారాయణ

నెల్లూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 9



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నగరంలోని నాలుగు పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని, మరో 11 పాఠశాలలను పి4 ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. మూలపేట బాలికల ఉన్నత, విఆర్‌సి, ఆర్‌ఎస్‌ఆర్ పాఠశాలలను శనివారం మంత్రి పరిశీలించారు. అనంతరం విఆర్‌సి పాఠశాలలో కార్పొరేషన్, విద్యాశాఖాధికారులు,

- మిగతా 2లో..

## పోలీసులు, ఖైదీలకు
# రాఖీ కట్టిన హోం మంత్రి

విశాఖపట్నం - సూర్య వాస్తవం, ఆగస్టు 9



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విశాఖలో శనివారం రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఆమె మొదటిగా విశాఖ ఎంవిపి.కాలనీలోని ఆటో డ్రైవర్ గిరీశ్‌కు, శాంతిభద్రతల

- మిగతా 2లో..

## చిన్నారులు, బ్రహ్మకుమారీలతో
# ప్రధాని రక్షాబంధన్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)
నివాసం నెం.7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో జరిగిన ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ప్రధాని మోదీకి రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. కొందరు చిన్నారులు ప్రధానితో కరచాలనం చేయగా, మరికొందరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇంకొందరు ఆయన చెంపపై ముద్దులు పెట్టి తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. చిన్నారుల ఆప్యాయతకు ప్రధాని మోదీ కూడా అంతే ప్రేమగా స్పందించారు. వారిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించి, ఆశీస్సులు అందించారు. ప్రధాని చుట్టూ చిన్నారులు సందడి చేస్తున్న చిత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసింది.

ఈ వేడుకల్లో బ్రహ్మకుమారీలు కూడా పాల్గొన్నారు. పలువురు బ్రహ్మకుమారీలు ప్రధానికి పవిత్రమైన రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అంతకుముందు, ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా దేశ ప్రజలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. "రక్షా బంధన్ ప్రత్యేక సందర్భంలో దేశ ప్రజలందరికీ నా శుభాకాంక్షలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, సోదర సోదరీమణుల మధ్య ఉండే పవిత్ర బంధాన్ని గౌరవిస్తుంది.

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)
'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు. ఓఆర్‌ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్‌ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణా లకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్‌జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్‌వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.

**తాగునీటితోపాటు..**

తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్‌గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్‌పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్‌ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# ట్రంప్ పేకమేడ కూలడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)
'తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిద'నేది నెపోలియన్ మాట. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచదేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోంది. అని అన్నారు. సుంకాల పేరుతో ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని దుయ్య బట్టారు. అప్పటివరకు భారత్ ఆయన జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. జాతీయమీడియాతో మాట్లాడిన స్టీవ్ హాంకీ.. భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. "సుంకాలపై ట్రంప్ నిర్ణ యాలు పూర్తిగా అర్థరహితం. ఇక్కడో విషయం చెప్పాలి. భారత్ విషయానికొస్తే.. ప్రస్తుతం ప్రధాని మోడీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురు చూడాలి. ఎందుకంటే ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుంది" అని ఆ ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు.

# 334 రాజకీయ పార్టీలపై వేటు

(మొదటి పేజీ తరువాయి)
ఈసీ వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేండ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ బరిలోకి దిగకపోవడంతో వాటిపై ఈసీ వేటు వేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అయి ఉన్నాయి. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయి. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి.ఎన్నికల సంఘం డీలిస్ట్ చేసిన రాజకీయ పార్టీల జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 18 పార్టీలు ఉన్నాయి. వీటిలో తెలంగాణ నుంచి 13 పార్టీలు , ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదు పార్టీలు ఉన్నాయి. ఆరు జాతీయ పార్టీలివే.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) (సీపీఐ(ఎం)), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్),నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ)

## పోలీసులు, ఖైదీలకు
# రాఖీ కట్టిన హోం మంత్రి

(మొదటి పేజీ తరువాయి)
సిఐ మురళీకి, ట్రాఫిక్ సిఐ ప్రసాద్‌కు, పోలీసు సిబ్బందికి రాఖీ కట్టి సంతోషాన్ని పంచుకున్నారు. ఆటోడ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంవిపి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కొర్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకుని ఆటోలో ఎంవిపి.కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వద్దగల ఆదర్శనగర్‌లో నివాసముంటున్న ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు రాఖీ కట్టి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె తన కార్యాలయంలో విధుల్లో ఉన్న ఇతర పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టారు. తదుపరి ఆరిలోవ సమీపంలోని కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. జైల్లోని 30 మంది ఖైదీలకు రాఖీలు కట్టారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు సమాజంపై అవగాహన కల్పించారు. సులభంగా డబ్బులు సంపాదించడం కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. బతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలని అన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండగను కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి ఖైదీలు చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జైళ్లశాఖ అధికారులకూ ఆమె రాఖీలు కట్టారు.

## పాఠశాలల్లో ద్విభాషా విధానం
# అమలుకు సిఫార్సు

(మొదటి పేజీ తరువాయి)
చేయడం మరియు ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించడం వంటి ద్విభాషా విధానాన్ని అమలు చేయాలని నివేదిక సిఫార్సు చేసింది. విద్యా బడ్జెట్‌లో ఉన్నత విద్యకు ప్రస్తుత కేటాయింపులను 14% నుండి 25-30%కి తిరిగి కేటాయించాలి. కొన్ని పరోక్ష పన్నులపై విద్యా సర్‌ఛార్జ్‌ను పరిగణించాలి. అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో సమగ్ర లైంగిక విద్యను ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ సంస్థలలో ఫీజులను నియంత్రించడానికి శాశ్వత నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయబడింది. ఈ నివేదికను అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వ మంత్రులకు ఇచ్చారు. రాబోయే రోజుల్లో జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదికను సమర్పించి, చర్చించి, రాష్ట్రంలో అమలు చేయడానికి నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్‌లో సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలో 11 మంది సభ్యులు, 6 మంది విషయ నిపుణులు, సలహాదారులు, సభ్య కార్యదర్శితో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది.

ఆ కమిటీ సుమారు రెండు సంవత్సరాలు అధ్యయనం చేసి, పాఠశాల విద్యకు సంబంధించి 580 పేజీలు, ఉన్నత విద్యకు సంబంధించి 455 పేజీలు, వృత్తి విద్యకు సంబంధించి 450 పేజీల నివేదికను రూపొందించింది. కమిషన్ మొత్తం 35 టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసింది, వాటిలో 16 పాఠశాల విద్యకు, 16 ఉన్నత విద్యకు మరియు 3 వృత్తి విద్యకు ఉన్నాయి. కమిషన్‌లో 379 మంది విషయ నిపుణులు ఉన్నారు.

కమిషన్ 42 సమావేశాలను నిర్వహించింది మరియు టాస్క్‌ఫోర్స్ 132 సమావేశాలు మరియు 132 సంభాషణలను నిర్వహించింది. కమిషన్ సిఫార్సులు వాస్తవికత యొక్క సమగ్ర అవగాహనపై ఆధారపడి ఉన్నాయి. అవి విస్తృతమైన సంప్రదింపులు, విద్యా రంగం నుండి పరిశీలన, అనుభావిక డేటా, సమాచారం మరియు దశాబ్దాలుగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో విద్యలో పాల్గొన్న వారి అనుభవం ఆధారంగా ఉన్నాయని కమిషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

## అల్లూరి మన్యం
# దశ దిశ మారుస్తా

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వం దారులు తెరిచింది. అల్లూరి జిల్లా పాడేరు మండలంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభ దీనికి వేదికైంది. మొత్తంగా 21 ఒప్పందాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థల ద్వారా కుదిరాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగానూ, విదేశాల్లోనూ మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అల్లూరి మన్యం దశా దిశా మారుస్తానని, గిరిజన అభివృద్ధిలోనే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు. పాడేరు మండలం లగిసపల్లి గ్రామంలో రెండు పంచాయతీల గ్రామాల ప్రజలతో ప్రభుత్వం నిర్వహించిన ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధి పట్ల తనకు ఒక స్పష్టత, శ్రద్ధ ఉన్నాయన్నారు. నాడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు శ్రీకారం చుట్టి గిరిజనులకు ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తే, దాన్ని తాను కొనసాగి స్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జిఒ నెంబర్ 3 తీసుకొస్తే, అనంతరం కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జిఒ రద్దయిందని తెలిపారు. ఆ జిఒ స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో ఐదు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్‌ను బలోపేతం చేశామన్నారు. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.

**మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు**

గిరిజనులు పండిస్తున్న అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని, ప్రస్తుతం పాడేరు ఏజెన్సీలో 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోందని, ఇప్పుడు మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నామని చంద్రబాబు తెలిపారు. గిరిజన రైతన్నలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

**గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి గిరిజన గ్రామానికీ రోడ్డు**

1,483 గిరిజన హేబిటేషన్లలో రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికూ రోడ్డు వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. రూ.8,575 కోట్ల వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తామన్నారు. రూ.1,938 కోట్ల వ్యయంతో ఐటిడిఎల పరిధిలో ఐదు వేల మందికి ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం కల్పించే రీతిలో ప్రత్యేక ఉపాధి కల్పన కార్యక్రమం చేపడతామని తెలిపారు. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో స్థానికంగా వెయ్యి వరకూ హెూమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తామన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని చంద్రబాబు దర్శించారు. గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ పండగలను, వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యమని, అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని చంద్రబాబు కితాబిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పలువురు అధికారులు పాల్గన్నారు.

**ఒప్పందాలు ఇలా..**

రంపచోడవరం ఐటిడిఎ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలిక సదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటిడిఎతో సిఎం సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకు జిసిసితో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిం చేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు ప్రభుత్వం చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్‌ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు మరో ఒప్పందం కుదిరింది. గిరిజన సహకార కార్పొరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగా హాతీ సర్వీసెస్ ఎల్‌ఎల్‌సి కంపెనీతో జిసిసి ఒప్పందం చేసుకుంది. యుఎస్‌ఎలోనూ జిసిసి సంస్థ తన రిటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనున్నట్టు ప్రభుత్వం చెప్పింది. గిరిజన ఉత్పత్తులను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు ట్రైఫెడ్-ఎపి జిసిసిలు సంయుక్తంగా రిటైల్ షోరూములను ఏర్పాటు చేసేందుకు ఆ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. షోరూముల వద్ద అరకు కాఫీ కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని ఒప్పందంలో అవగాహనకు వచ్చారు. ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థ కూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జిసిసితో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రిఫైనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పనకు సబ్‌కో సంస్థ ఎంఒయు కుదుర్చుకుంది. ప్రస్తుతం ఉన్న ప్రాంతంతోపాటు అదనంగా నాలుగు వేల ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటిసి సంస్థ ఐటిడిఎ పాడేరుతో ఒప్పందం చేసుకుంది.

## రాఖీ పండుగ అంటే
# కేవలం ఒక దారం కాదు

**- రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**
**- రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం**
**- ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ**

అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 9

రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం-2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

## నాతో ఏ సంబంధం
# లేకపోయినా...

**- రాఖీ పండుగ రోజున షర్మిల భావోద్వేగం**
**- ప్రేమానురాగాలకు రక్షాబంధన్ ప్రతీక అన్న షర్మిల**
**- రాష్ట్రంలోని ప్రతి అన్న, తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షర్మిల**
**- వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకున్నారని భావోద్వేగం**

అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 9

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని బంధాలకన్నా రక్త సంబంధం గొప్పదని... తనతో రక్త సంబంధం లేకపోయినా... వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకుని తనను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రతి అన్న, ప్రతి తమ్ముడు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

# పీ4 ద్వారా పాఠశాలల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)
ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. మూలపేట బాలికోన్నత పాఠశాల, ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్స్‌ను డిఎస్‌ఆర్ బ్రదర్స్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధునీకరిస్తు న్నారన్నారు. మరిన్ని పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు మరి కొంతమందిముందుకు వస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ తరహా విద్యను పేద విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు నగర పరిధిలోని 11 హైస్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తున్నామన్నారు.

## సంపాదకీయం



# మోడీ రాజీపడ్డారా...

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్‌ను వాటేసుకున్నాడు.. కౌగిలిం చుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.అమెరికాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా - భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకాదు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# కర్నూలు లో హైటెక్ వ్యభిచారం

## వ్యభిచారం నడుపుతున్న ముఠా గుట్టురట్టు

**కర్నూలు క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** కర్నూలు శివారు గుత్తి పెట్రోల్ బంకు సమీపంలోని ఓ ఇంట్లో కొన్ని నెలలుగా గుట్టుగా వ్యభిచారం సాగుతున్నట్లు సమాచారం అందడంతో నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహా, ఎస్ఐలు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ కిషోర్ రెడ్డిలు స్థావరంపై దాడి చేసి నిర్వాహకులతో పాటు విటులను అరెస్టు చేసి కటకటాలకు పంపారు. అరెస్టయిన వారిలో 9 మంది నిర్వాహకులు, నలుగురు విటులు ఉన్నారు.విజయవాడ, అనంతపురం, హైదరాబాదు, నంద్యాల ప్రాంతాల నుంచి యువతులు, మహిళలను తీసుకువచ్చి వ్యభిచార రొంపిలోకి దింపి వ్యాపారం సాగించేవారు. అమ్మాయిల ఫోటోలను వాట్సాప్‌లో పంపి విటులను ఆకర్షిస్తూ కొంతకాలంగా వ్యాపారం సాగిస్తూ వారిపై వచ్చే ఆదాయాన్ని నిర్వాహకులు వనరుగా మార్చుకున్నారని విచారణలో బయటపడింది. కల్లూరుకు చెందిన ఆళ్ల మధుసూదన్, నందికొట్కూరులోని మద్దూరు సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్ రజాక్, కర్నూలు షరీన్ నగర్‌కు చెందిన ఆరెపోగు శేఖర్, బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురానికి చెందిన అరిగెల శ్రీనివాసులు, కర్నూలు బాలాజీ నగర్‌కు చెందిన సుజాత, కర్నూలు సంతోష్ నగర్‌కు చెందిన గూగుల్రోజ్ సైలు, నంద్యాల జిల్లా బనగానపల్లె ఈద్గా నగర్‌కు చెందిన షేక్ మాబున్ని, విజయవాడ హనుమాన్ నగర్‌కు చెందిన పులిపాక లక్ష్మి, కర్నూలు బాలాజీ నగర్‌కు చెందిన పోలిరెడ్డి భార్య అన్యం నారాయణమ్మ కలసి వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.నిర్వాహకులతో పాటు విటులు కురువ రవిబాబు, బింగి బాల అంకన్న, జయకృష్ణ, మిఠాయి పరుశురాం లాల్ తదితరులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. నిర్మానుష్య ప్రాంతాల్లో ఇల్లు అద్దెకు తీసుకుని ఇలాంటి వ్యభిచార గృహాలు నిర్వహిస్తారని, ఇంటి యజమానులు వివరాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఇల్లు అద్దెకు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా వ్యభిచార కార్యకలాపాలు సాగుతుంటే డయల్ 112 లేదా 91211 01062 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ





**విజయవాడ-సూర్య వాస్తవం:** ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో.. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటయింది. దాదాపు ఈ కేసులో 40 మంది వరకు నిందితులు ఉన్నారు. ఓ 12 మంది అరెస్టు అయ్యారు. మరి కొంతమంది పరారీలో ఉన్నారు. ఈ కేసులో ఏ 5 నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన అరెస్టు ఇంతవరకు జరగలేదు. ఈ కేసులో తొలుత అరెస్ట్ అయ్యారు రాజ్ కసిరెడ్డి. అనంతరం వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పని చేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప రెస్ట్ అయ్యారు. అటు తర్వాత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకుంది సిట్. అక్కడకు కొద్ది రోజులకే రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. దీంతో ఇక తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం నడిచింది. అయితే ఈ కుంభకోణంలో జగన్ కుటుంబ సభ్యులకు సైతం ప్రముఖంగా వినిపించాయి.తొలి ఛార్జ్ షీట్లో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు తరచూ వచ్చింది. దీంతో అంతిమ లబ్ధిదారుడు ఆయనేనన్న టాక్ వినిపించింది. జగన్ అరెస్టు జరుగుతుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఇది రాజకీయ కక్షపూరిత కేసుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానించింది. ఈ కేసు నిలబడదని కూడా చెప్పుకొచ్చింది. కానీ ప్రత్యేక దర్యాప్తు బృందం లోతైన విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో లిక్కర్ కుంభకోణంలో ఉన్న నిందితులకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు డబ్బుల నోట్ల కట్టలు లెక్కబెడుతూ కనిపించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. మరోవైపు చార్టెడ్ ఫ్లైట్లో ప్రముఖ హీరోయిన్ తో ఉన్న సెల్ఫీ కూడా హల్చల్ చేసింది. ప్రత్యేక విమానంలో డబ్బుల నోట్ల కట్టలు తరలిస్తున్న ఫోటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇవన్నీ మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొమ్ము అని.. తాడేపల్లి ప్యాలెస్ కు తరలించే ప్రయత్నంలో భాగంగా చిక్కిన ఫోటోలేనని టిడిపి కూటమి ఆరోపిస్తోంది. అయితే సిట్ చేతికి ఇలాంటి ఫోటోలు,



వీడియోలు చాలా చిక్కినట్లు ప్రచారం నడుస్తోంది.

అయితే ఈ లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితులంతా జగన్మోహన్ రెడ్డికి బంధువులేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆయన జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు అని టిడిపి సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. 2019 ఎన్నికలకు ముందు రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా చేరిన మరుక్షణం ఆయన జగన్మోహన్ రెడ్డి కోటరీలో చేరిపోయారు. మద్యం కంపెనీలు నిర్వహించే రాజ్ కసిరెడ్డికి జగన్ ఈమధ్య కుంభకోణం బాధ్యతలు అప్పగించినట్లు వెంకట రమణారెడ్డి ఆరోపించారు. అయితే రాజ్ కసిరెడ్డి ఎవరో కాదని.. వైయస్ సుజాత రెడ్డి స్వయానా అల్లుడని సంచలన ప్రకటన చేశారు ఆనం. స్వయానా మేనత్త అల్లుడు కావడం, మద్యం వ్యాపారంలో అనుభవం ఉండడంతోనే జగన్ తన కోటరీలోకి రాజ్ కసిరెడ్డిని తీసుకొచ్చారని టిడిపి నేత తాజాగా ఆరోపించారు. తద్వారా ఈమద్యం కుంభకోణంలో వైయస్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని ఆరోపిస్తోంది తెలుగుదేశం పార్టీ.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని మార్చారు. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపింది.

ఈ తరుణంలో మద్యం తయారు చేసే కంపెనీలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. డిస్టలరీలను సైతం తమ చెప్పు చేతల్లోకి తెచ్చుకొని.. భారీగా కమిషన్లు దండుకున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేసింది. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. దాదాపు 18 వేల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని.. 3500 కోట్ల రూపాయలు వైసీపీ నేతలు కొల్లగొట్టారని సీట్ తేల్చింది. అయితే ఈ మొత్తం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు జగన్ అన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మద్యం కుంభకోణమే అన్నదే జరగలేదని వైసిపి ఆరోపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి రాజ్ కసిరెడ్డి సమీప బంధువు అని తేలడం మాత్రం కొత్త మలుపు తిరిగినట్లు అయింది. ఈ అంశాన్ని టిడిపి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే మద్యం మకిలి జగన్ కుటుంబానికి అంటిందన్నమాట. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# రొయ్యల సాగుకు అమెరికా షాక్



**ఏలూరు-సూర్య వాస్తవం:** అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్‌లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది.2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది.2023-24లో భారతదేశం అమెరికాకు ?2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్‌కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్‌తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్‌లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280-?300కి చేరింది.

అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.ఇది కేవలం తీర ప్రాంతాలకే పరిమితం కాదు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఉప్పునీటి ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని రైతులు తమ లవణీయత గల భూములను సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.

ఎగుమతులు నిలిచిపోతే, కొత్తగా ఈ రంగంలోకి వచ్చిన ఈ రైతులు అమెరికా సుంకాలు తగ్గించడం కోసం ప్రభుత్వం చర్చలు జరపడం ఒక మార్గం. ఒకవేళ అధిక సుంకాలు కొనసాగితే, ఈ ఒప్పందంలోని సుంకాల ప్రయోజనాలను ఉపయోగించుకుని యూకేకు రొయ్యల ఎగుమతులను పెంచుకునే అవకాశం ఉంది.రొయ్యలకు బ్రాండింగ్ కల్పించి, విదేశీ మార్కెట్లలో అభివృద్ధి చేయడంలో మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక పాత్ర పోషించవచ్చు. చిన్న రైతులకు రుణ సౌకర్యాలు, బీమా సౌకర్యాలు మెరుగుపరచాలి.దేశంలో రొయ్యల వినియోగాన్ని పెంచడం కూడా అంతే అవసరం. రొయ్యల పోషక విలువలను ప్రచారం చేయడం ద్వారా భారతీయ మాంసాహార ప్రియులకు చేరువ చేయవచ్చు.

# చెరువులు కాదు..... మైదానాలు..!

- చినుకు పడితే... చిత్తడే
- మైదానంలో నిలిచిపోయిన వర్షపునీరు
- రాత్రుల్లో మందుబాబులకు అడ్డా
- అనంతపురం ఆర్ట్స్ కాలేజ్, జూనియర్ కళాశాల మైదానాల పరిస్థితి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** అనంతపురం పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, జూనియర్ కళాశాలలోని క్రీడా మైదానలు వర్షపు నీటితో నిండి చెరువును తలపిస్తున్నాయి, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు క్రీడా మైదానంలో భారీగా నీరు చేరింది. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోయింది. విద్యార్థులు, డైలీ వాకర్స్ వ్యాయామంతో పాటు నడక కొనసాగిస్తూ వివిధ క్రీడలు ఆడడానికి అనువుగా క్రీడామైదానం ఉంది. వర్షపు నీరు నిల్వ ఉండటంతో వ్యాయామం, క్రీడలకు ఇబ్బందిగా మారింది. పలువురు కోచ్లు విద్యార్థులకు ఉచితంగా శిక్షణ తరగతులుతో పాటు ఎన్.సిసి శిక్షణా తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. వర్షపు నీరు క్రీడా మైదానంలో నిలిచిపోవడంతో ప్రస్తుతం శిక్షణ తరగతులు కూడా నిలిచి పోయాయి. అధికారులు వెంటనే స్పందించి నిలిచిపోయిన వర్షపు నీరును బయటికి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, క్రీడాకారులు, వాకర్స్ కోరుతున్నారు.

**బాయ్స్ హాస్టల్‌కు పొంచి ఉన్న ప్రమాదం**

చిన్న వర్షం కురిస్తే చాలు.. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో దోమలకు ఆవాసంగా మారుతోంది. అక్కడ బాలుర వసతి గృహం ఉండడంతో రోగాల బారిన పడతారని పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. వర్షాకాలంలో వాతావరణంలో తేమ పెరగడం వల్ల, సూక్ష్మజీవులు వృద్ధి చెంది, అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, జ్వరం, విరేచనాలు, చర్మ సమస్యలు వంటివి వచ్చే అవకాశం ఉందనీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు, నీరు కలుషితమై, అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా దోమలు వృద్ధి చెంది, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**రక్షణ గోడ లేక... మందుబాబులకు అడ్డాగా**

రక్షణ గోడ లేకపోవడంతో మందుబాబులు రాత్రివేళల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నారు. జూనియర్ కళాశాల మైదానంలో గేట్ సరిగ్గా లేకపో వడంతో మందుబాబులు రాత్రి వేళల్లో లోపలకి చొరబడి హల్‌చల్ చేస్తున్నారనీ బలంగా వాదనలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఎక్కడికక్కడ మందుసీసాలు పడేయడంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు . కొన్ని సందర్భాల్లో గాజు పెంకులు గుచ్చుకుని గాయాల పాలవుతున్నారు. క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలని, రక్షణ గోడలు నిర్మించాలని, సౌకర్యాలు కల్పించాలని పలువురు వాకర్స్, క్రీడాకారులు కోరుతున్నారు. ఈ దిశగా కళాశాల ప్రధాన అధికారులు, పాలకులు, పోలీసు వారు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.





## సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### - సీపీఐ రవీంద్ర



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** జిల్లాలో కరువు నివారణ సాగునీరు త్రాగునీరు సాధించడం కోసం ఉద్యోగ కార్మిక సమస్యల సాధనకు మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు నిర్మూలన కోసం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగ భృతి కోసం నిరంతరం సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉందని మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభలు అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 12 13న నిర్వహిస్తున్నామని తెలియజేశారు.12న ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నాము.కె ఎస్ ఆర్ కళాశాలలో బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు.13న నగరంలోని గుత్తి రోడ్డు కనకదాసు కళ్యాణ మండపం లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నాము. అందువలన రైతులు కార్మికులు మేధావులు విద్యార్థులు విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చలపతి శాఖ కార్యదర్శులు విశ్రాంతి ఆదినారాయణ సంజీవులు ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి సీనియర్ మేట్‌గా శివయ్య



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కొన్ని సంవత్సరాల నుండి కూలీలుగా పనిచేస్తున్న సీనియర్ కూలీలను మేట్లుగా ఎంపిక చేస్తున్నారు. అందులో భాగంగానే రాప్తాడు మండలంలోని గంగలకుంట గ్రామానికి చెందిన ఉపాధి కూలీ శివయ్యను మేట్‌గా ఎన్నుకున్నారు. ఈ శుభ సంధర్భంగా మేట్ శివయ్య టిడిపి రాప్తాడు మండల ఇన్‌ఛార్జి ధర్మవరం మురళిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కురుబ సాధికారిక డైరెక్టర్ రమణ, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, కాంట్రాక్టర్ బైటీని ప్రసాద్, కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ రామానాయుడు, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పులివెందుల జడ్పీటీసీ బై ఎలక్షన్స్‌లో

# టీడీపీని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### - డీసీఎంస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు



**డోన్ -సూర్య వాస్తవం, ఆగస్టు 9:** తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పులివెందుల మండలం జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి బై ఎలక్షన్ సందర్భంగా ఇన్‌ఛార్జి మినిస్టర్ సవితమ్మ, జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీని వాస్ రెడ్డి, ఎలక్షన్ స్టేట్ అబ్సర్వర్ అమర్నాథ్ రెడ్డి, డీసీఎంస్ ఛైర్మన్ వై. నాగేశ్వరరావు ఇతర టీడీపీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించి జడ్పీటీసీ ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీ గెలిచేందుకు రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి దిశా నిర్దేశాలు చేయడం జరిగింది. పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ జడ్పీటీసీ ఎలక్షన్ ప్రచారంలో డీసీఎంస్ ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, బిసి సెల్ జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు , బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవింద నాయుడు గ్రామ టీడీపీ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి , చెన్నకేశవరెడ్డి, గురునాథ్ రెడ్డి అంకిరెడ్డి,నారాయణరెడ్డి , అంజి రెడ్డి, కాసిం సాహెబ్ దూదేకుల బాబు, దూదేకుల గఫూర్ తదితర ముఖ్య నాయకులు, ప్రచారం లో పాల్గొని టీడీపీ ప్రభుత్వం ఏడాది లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వైసీపీ పాలనలో రాష్ట్రం ఎలా రాక్షస కాండగా మారిందో ప్రజలకు తెలుసని పులివెందుల వైసీపీ కంచుకోట కాదని ప్రజలలో మార్పు వచ్చిందని గతేడాది ఎన్నికలు నిరూపించాయి. ప్రజలు అభివృద్ధి కోరు తున్నారు, రాజకీయ మార్పు కోరు తున్నారని, టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలా అభవృద్ధి చేస్తున్నారో ప్రజలు గమ నిస్తున్నారని ఈ సారి జడ్పీటీసీ ఎలక్షన్స్ లో టీడీపీ ప్రభుత్వం భారీ మె జారిటీతో గెలుపొందుతుందని తెలియ జేసారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నాయో తమ నియోజ కవర్గానికి ఏ సౌకర్యలు కావాలో ప్రజలనుండి తెలుసుకోవడం జరుగుతుంది.





## సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్

### - అనంతపురం జిల్లా ప్రజలకు రక్షా బందన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు


### - జిల్లా ఎస్పీ పి.జగదీష్




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** జిల్లాలోని సోదర సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని... రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి క్షేమంగా... సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారన్నారు. సోదర సోదరీ మణుల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అక్కాతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. వీరి అనురాగానికి సంకేతమైన ఈ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

# నా విజయంలో అక్క, చెల్లెమ్మల పాత్ర ఎంతో ఉంది

- రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- ఎమ్మెల్యే నివాసంలో రాఖీ కట్టిన సోదరీమణులు
- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు
- ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున వచ్చిన మహిళలు





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ని గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీ మణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మితా యిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజక వర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు

## పరిటాల ఇంట్లో రక్షాబంధన్ వేడుకలు



**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్ట మని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఎమ్మెల్యే పరి టాల సునీత కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మ వరపు బాలాజీ మురళీ కిరణ్ రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టినారు.మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకు న్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కుటుంబంలో రక్షా బంధన్ సందడి నెలకొంది. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టినారు.అలాగే ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి గన్ మెన్లకు రాఖీలు కట్టినారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తూ ఉన్నారని చెప్పారు. రాజకీయాల్లో ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమే అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలియజేశారు.

## అక్క చెల్లెమ్మలకు అండగా ఉంటా

### - పరిటాల శ్రీరామ్






**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** అక్క చెల్లెమ్మలకు ఆపద వస్తే అండగా ఉంటానని ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు పట్టణానికి చెందిన అన్ని వర్గాల మహిళలు పరిటాల శ్రీరామ్ కు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. పరిటాల శ్రీరామ్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వాళ్లతో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంధర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారన్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క చెల్లెళ్లకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్వర్టు మరమ్మతు చేయిస్తా

### - టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్



**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** ఈదులవంక కల్వర్టు మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ముదిగుబ్బ మండలం మల్లేపల్లి రోడ్డులో గురువారం రాత్రి కురిసిన వర్షాలకు కల్వర్టు తెగిపోవడంతో 15 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయిన విషయం తెలిసిన వెంటనే పరిటాల శ్రీరామ్ పంచాయతీరాజ్ డీ.ఇ శ్రీరాములు తహసీల్దార్ నారాయణస్వామి కలిసి కూలిపోయిన కల్వర్టును పరిశీలించారు. దీని మరమ్మతులకు ఎంత మేర ఖర్చవుతుంది. ఎంత నిధులు అవసరం. నిధులు వచ్చాక ఎన్ని రోజులకు పనులు పూర్తి చేస్తారు. వంటి అంశాల గురించి శ్రీరామ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ఈ సమస్యపై కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడతామన్నారు.

ప్రస్తుతం 15 గ్రామాల ప్రజలు మలకవేముల క్రాస్ మీదుగా వెళ్తున్నారని తెలిపారు. మండల కేంద్రానికి రావాలంటే 10 కిలోమీటర్లు చుట్టేసుకుని రావాల్సి వస్తోందన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తల సమాచారం మేరకు 19ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వం హయాంలో పీ.ఎం.జీ.ఎస్.వై పథకం కింద రూ.621.38 లక్షల నిధులు ఖర్చు చేసి ఈ రోడ్డు నిర్మించారన్నారు. 2020లో కురిసిన తుపానుతో మద్దిలేరు వాగు ఉప్పొంగి నీటి ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. అధికారులు తాత్కాలికంగా రాళ్లు మట్టివేసి మరమ్మతులు చేసినా రెండోసారి అధిక వర్షాలకు మట్టి కొట్టుకుపోయి అంచులు విరిగిపడ్డాయన్నారు. గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపకుండా మళ్లీ తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేయడం వలన సమస్య వచ్చిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభిస్తామన్నారు.

## అధిక వడ్డీల విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించవద్దు


### - వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
### - ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన సీఐ మర్యాదపూర్వక భేటి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నూతన సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం వన్ టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అయ్యారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దని ఎమ్మెల్యే సీఐకి సూచించారు. వన్ టౌన్ లో విధులు కాస్త కష్టతరంగా ఉంటాయని రాజకీయపరంగా ఎలాంటి ఒత్తిళ్లు మీకు ఉండవన్నారు. ముఖ్యంగా ఇటీవల అధిక వడ్డీల పేరుతో మధ్యతరగతి వర్గాల వారిని వేధిస్తున్నారని.. వీటి విషయంలో కఠినంగా వ్యహరించాలని ఎమ్మెల్యే సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చర్యలు ఉండాలన్నారు. ఇందులో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించవద్దన్నారు. తమ వైపు నుంచి పోలీసులకు పూర్తి సహకారం ఉంటుందని.. స్వేచ్ఛగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# 14నెలల్లో రూ.1.75కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు

- సీఎం చంద్రబాబుకు అర్బన్ నియోజకవర్గంపై ఉన్న ప్రేమకు నిదర్శనం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- అర్బన్ కార్యాలయంలో ఆరుగురికి 6.47లక్షలు చెక్కులు అందజేత
- నాలుగేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి చూస్తారన్న ఎమ్మెల్యే




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** 14 నెలల కాలంలోనే ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని.. అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఒకరికి కూడా ఇలాంటి సాయం చేయలేదని విమర్శలు చేశారు. ఆయన పాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు 47 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించారన్నారు. పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి.. 8.50లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027కి పోలవరం పూర్తి చేస్తామని.. అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని.. అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈరోజు అహ్మద్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, రామకృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పిన రహదారి చిహ్నాలు...!

- అస్తవ్యస్తంగా వాహనాల రాకపోకలతో అవస్థలు
- హైవే రోడ్డు దాటాలంటే వణుకు
- ట్రాఫిక్ సిగ్నల్స్ లేక ప్రమాదాలు
- ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించేనా..?




**పామిడి - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** ట్రాఫిక్ నియంత్రణ పరికరాలుగా ట్రాఫిక్ సంకేతాలు ఏర్పాటు చేస్తారు. రోడ్డు వినియోగ దారులకు సమాచారం అందించడానికి రోడ్ల పక్కన ఏర్పాటు చేయబడిన సంకేతాలు. పామిడి పట్టణం లోనీ హైదరాబాద్ బెంగళూరు హైవేలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేక పోవడంతో నిత్యం ప్రమాదాలకు కారణం అవు తున్నాయి. అంబేద్కర్ కాలనీ వై జంక్షన్‌లో అనంత పురం, కర్నూల్ వెళ్ళే రహదారి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్స్ దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ లేక వాహనాల రాకపోకలు అస్తవ్యస్తంగా ఉండడంతో దీంతో వాహనాలు వేగంగా రావడంతో రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయనీ పట్టణ వాసులు వాపో తున్నారు. గతంలో ఈ రహదారిలో చాలా వాహనాలు ప్రమాదాలకు గురై చాలామంది ప్రాణాలు కోల్పోయారు. కొండూరు, ఈరన్నపల్లి, నాగలాపురం ,గంజికుంటపల్లి వెళ్లాలంటే రోడ్డు దాటాల్సిందే ... ఈ కూడలిలో వాహనచోదకులు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదం జరగక తప్పదు అంబేద్కర్ కాలనీవాసులు, కొండూరు, వీరన్నపల్లి కి ప్రజలు వెళ్లాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రోడ్డు దాటాల్సి వస్తుంది. అధికారులు పాలకవర్గం ఇప్పటికైనా దృష్టి సారించి ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ( వైట్ లైన్స్) ఏర్పాటు చేయాలని వాహనచోదకులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువు

- వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి
- కూటమి ప్రభుత్వానికి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరిక




**నాయుడుపేట- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళలకు మంచి చేస్తాం అని ప్రగల్బాల పలుకుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది కూటమి పాలనలో మహిళలపై అగాయిత్యాలు పెరిగి పోయాయని తెలిపారు. కూటమి ప్రజా ప్రతినిధులు పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, మాజీ మహిళా ప్రతినిధుల మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో దూషిస్తూ చేస్తున్న వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ అరచకాలను ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం నేర్పిస్తున్న సంస్కృతిని రాబోయే ప్రభుత్వాలు అనుసరించి తీరుతాయని తెలిపారు. పరుష పదజాలంతో మహిళల మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోను అమలు చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన ఉండా లన్నారు. ప్రతిపక్ష నేతలపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం ఏరులై పారుతుంది అన్నారు. గ్రామాల్లో వీధి వీధినా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని దీనితో మహిళలు ధైర్యంగా వీధుల్లో తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని ప్రకటించిన కూటమీ ప్రభుత్వం కొన్ని కేటగిరి బస్సులు మాత్రం కేటాయించడం శోచ నీయమన్నారు. అన్ని రకాల కేటగిరి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు.

అనంతరం వైసిపి మహిళా విభాగం రాష్ట్ర నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కాకాణి పూజితను వైసిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కురుగొండ ధనలక్ష్మి, నెల్లూరు జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, వైసిపి సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, పలువురు మహిళా నేతలు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# జిల్లాలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## - ఆదివాసీల సంస్కృతి, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం
## - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తం, ఆగస్టు 09:** ఆదివాసీల సంస్కృతి హక్కుల పరిరక్షణ పై ప్రజలలో అవగాహన కల్పించేందుకే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.... ఆదివాసీల సంస్కృతి హక్కుల పరిరక్షణ అనే ఉద్దేశాలను ప్రజలందరూ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొం దించేటప్పుడే ఆదివాసీల హక్కుల కోసం అధికరణ 46 అధికరణ 332 వంటి అధికరణలతో ఆదివాసీలకు హక్కులను కల్పించార న్నారు అదేవిధంగా రాజ్యాంగం లోని షెడ్యూల్ 5, 6 లతో ఆదివాసీలకు స్వయం పరిపాలన దిశగా హక్కులను కల్పించారన్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు సంబంధించిన పథకాలు హక్కులపై తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలోని 12 గిరిజన సంక్షేమ పాఠశాలలు గిరిజన సంక్షేమ హాస్టల్లో వసతులు, విద్యపై మండల ప్రత్యేక అధికారులు తాసిల్దారుల దగ్గర నుండి నివేదికలు అందుతున్నాయని సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఆధార్ కార్డు ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ ఇదివరకే అధికారులకు తగిన సూచనలు చేశారని తెలిపారు. ఆదివాసీల పథకాలకు సంబంధించిన సమస్యలు భూములకు సంబంధించిన సమస్యలపై జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ..... ప్రపంచ ఆదివాసీల సంస్కృతి మరియు వారి సంప్రదాయాన్ని గుర్తించడానికి 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గుర్తించిందన్నారు. ఆదివాసీలు పర్యావరణ పరిరక్షణకు, సేంద్రీయ వ్యవసాయానికి, అడవుల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర సమరంలో బిర్సా ముండా, కొమరం భీం, వంటి గొప్ప నాయకులు స్వాతంత్ర ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అన్నమయ్య జిల్లాలో గిరిజన హాస్టల్లో బాలల కంటే బాలికలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని గిరిజన పిల్లలందరూ వృద్ధిలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన నాయకులు మాట్లాడుతూ...... అంబేద్కర్, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎంతోమంది నాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడారని ఈ సందర్భంగా వారందరినీ గుర్తుంచు కోవాలన్నారు. గిరిజన పిల్లలందరూ చదువు కుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం ఎన్నో రకాల ఉపాధి కల్పన అవకాశాలు కల్పిస్తుందని, ముద్ర లోన్లు, పీఎం ఈజిపి, తదితర పథకాలను ఉపయో గించుకొని ఉపాధి పొందడమే కాకుండా ఉపాధి కల్పించాలని బాలబాలికలకు సూచించారు. ఈ వేదు కలలో డిఆర్ఓ మధుసూదనరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మరియు సిబ్బంది, రైల్వేకోడూరు జడ్పిటిసి రత్నమ్మ, గిరిజన నాయకులు, గిరిజన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పౌల్ట్రీ నిర్మాణం పనులు అడ్డుకున్న టీడీపీ నేతలు

## - చెరువులో అడ్డంగా వేసిన గ్రావెల్ రోడ్డును తొలగించాలని డిమాండ్







**పెళ్లకూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న మన్నేముత్తూరు చెరువు భూములను ఆక్రమించి ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణ పనులను శనివారం నీటి సంఘం అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నేత పాపాడి రాజగోపాల్ రెడ్డి అడ్డుకొని నిలిపివేశారు. సర్వే నంబర్ 34 -2 లో 0.70 ఎకరాలు, సర్వే నంబర్ 43-4లో 1 ఎకరం మొత్తం1.70 ఎకరాలు చెరువు భూములను ఆక్రమించి పౌల్ట్రీ నిర్మాణం చేస్తున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా మరో మూడు ఎకరాలు చెరువు భూములను కూడా ఆక్రమించినట్లు ఆరోపించారు. నీటిపారుదల శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అక్ర మంగా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. చెరువులో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు వల్ల సాగునీటి సరఫరాకు ఇబ్బందులని వెల్లడించారు. చిల్లకూరు, వడ్డీ పాలెం గ్రామాలకు అత్యంత సమీపంలో పౌల్ట్రీ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో గాలి, నీటి కాలు ష్యం ఏర్పడి మూగ జీవాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అందువల్ల పౌల్ట్రీ అక్రమ నిర్మాణపు పనులను అడ్డుకొని నిలిపేసినట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా చెరువుకు అడ్డంగా ఏర్పాటు చేసిన అక్రమ గ్రావెల్ రోడ్డు నిర్మాణం, అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణం, పౌల్ట్రీ నిర్మాణం కోసం చెరువు భూముల ఆక్రమణ, పౌల్ట్రీ నిర్మాణం కోసం వ్యవసాయ భూముల మధ్య ఎత్తును పెంచడం, పౌల్ట్రీ లెవలింగ్ పనుల కోసం యంత్రాలతో చెరువులో మట్టి తవ్వకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌కు, స్థానిక శాసన సభ్యురాలకు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు సన్నాడి వేణు రెడ్డి, వీఆర్వో వంశీ ఉన్నారు.

# కిసాన్ ధన్ ఆరోగ్య యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - సీఈఓ వెంకటరమణ



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** కిసాన్ ధన్ ఆరోగ్య యోజన పాడి ఆరోగ్య పథకాన్ని రైతులు సద్వియోగం చేసుకోవాలని కిసాన్ ధన్ ఆరోగ్య యోజన సిఈఓ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం పొందిన రైతులకు, కౌలు రైతులకు పలు రకాల ఆరోగ్య భీమా ప్రయోజనాలు, ధాన్య నష్ట పరిహారం, వ్యవసాయ పరికరాలపై రాయితీ, రుణ సౌకర్యం, పార్మింగ్ గ్రుడ్డు ఉత్పత్తి, కోళ్ల పెంపకం, సేంద్రీయ వ్యవసాయ పొలాలు, పాల ఉత్పత్తి లాంటి మరెన్నో సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. కావున రైతులు ఈ పథకాన్ని




ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందాలని తెలిపారు. అంతే కాకుండా రైతుల బిడ్డల నిరుద్యోగ యువతకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని మండలాలలో కిసాన్ ధన్ ఆరోగ్య యోజన లో పనిచేయుటకు మండల కో-ఆర్డినేటర్ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వారికి మంచి జీతాలతో పాటు సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. సంప్రదించాలనేవారు 9063270906.

# గ్రామీణ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## - ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ

**పెళ్లకూరు- సూర్య వాస్తవం, ఆగస్టు 09:** రానున్న వర్షాకాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎక్కడా లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ సూచించారు. గ్రామ ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడటం అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యల పరిష్కారంపై కూడా అధికారులను దృష్టి సారించమని ఆదేశించారు. తరువాత వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, అమలు చేసిన పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, వైద్యం, ఉపాధి హామీ, పొదుపు, రెవెన్యూ, పశు వైద్య, హౌసింగ్ వంటి విభాగాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలకుమారి, ఇన్‌చార్జి ఎంపీడీవో వీరకుమార్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, ఏపిఎం ఉషా, ఏపీవో మునిరాజ్, హౌసింగ్ ఏఈ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# మానసిక వికలాంగులను అక్కున చేర్చుకుంటున్న మనో బంధు

## - మానసిక వ్యాధి గ్రస్తులకు వరదాయిని మనో బంధు ఫౌండేషన్





**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 9:** రాయలసీమ జిల్లాల్లో వీధి అనాధ మానసిక రోగులను ఆసుపత్రికి చేర్చుటకు ఈ వారాంతంలో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్న మనో బంధు ఫౌండేషన్ ఫిబ్రవరి లో కడప రిమ్స్ హాస్పిటల్ లో చేర్పించిన నలుగురు మానసిక వికలాంగులను ఈ రోజు పూర్తిగా స్వస్థత చేకూరి వారి ఇళ్లకు చేర్చడమైనది. ఆగస్టు 8 నుంచి మనో బంధు ఫౌండేషన్ రాయలసీమ జిల్లాల్లో వీధులలో అనాథులుగా సంచరించే మానసిక రోగులను గుర్తించి వారిని తీసుకెళ్లి కడప మానసిక వైద్యశాలకు చేర్చుటకు డ్రైవ్ చేపట్టడం జరుగుతుంది. మనో బంధు అంబులెన్స్ వారం రోజుల పాటు జిల్లాలో తిరుగు తుంది. జిల్లాలలోని స్థానిక మనో బంధు సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల, సామాజిక కార్యకర్తల సహకారం తో మానసిక రోగులను తీసుకొనివచ్చి కడప ఐయంహెచ్ ఆసుపత్రిలో చేర్పించడం జరుగుతుంది. గత సంవత్సరం అక్టోబర్‌లో ప్రారంభించిన డ్రైవ్ లో 78 మందిని ఈ జిల్లాల నుంచి సేకరించి మానసిక వైద్యశాలలో చేర్పించి వైద్య చేయించడం జరిగింది. మానసికంగా కోలుకున్న వారిని వారి ఇండ్లకు చేర్చడం గాని నిరాశ్రయుల ఆశ్రమాలకు చేర్చడం జరిగింది. ఇంకా పది మంది మానసిక వ్యాధి గ్రస్తులు కడప రిమ్స్ వైద్యశాలలో వైద్యం పొందుతున్నారు. ఇప్పుడు చేపట్టిన డ్రైవ్ ఈ క్రింద తెలిపిన తేదిలలో ఆయా జిల్లాల్లో మనో బంధు అంబులెన్స్ తిరుగుతుంది. ఆగస్టు 9,10 అనంతపురం, ఆగస్టు 11 కడప జిల్లా,12,13 కర్నూలు నంద్యాల, 14-అన్నమయ్య జల్లా. ఈ డ్రైవ్ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం వలసిందిగా మనో బంధు సభ్యులకు స్వచ్ఛంద సేవా సంస్థలకు సామాజిక కార్యకర్తలకు విన్నపం. శనివారం జరిపిన డ్రైవ్‌లో ఇద్దరు కళ్యాణదుర్గం, ఇద్దరు అనంతపురం నుంచి కడపకు తరలించడమైనది. కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయకర్త డా.యం. సురేష్ బాబు, రాయలసీమ సమన్వ యకర్తలు లయన్ బాయినేని నాగేంద్ర ప్రసాద్, అనంతపురం అండ్ సత్యసాయి జిల్లా కోఆర్డి నేటర్, 94409 31839, యం. శశికళ, మనోబంధు సమన్వయకర్త జీ.ఉజ్వల్, డా.హెచ్. రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


# అన్నా క్యాంటీన్‌లో జేసీ ఆకస్మిక తనిఖీ





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** రాయచోటిలోని మార్కెట్ యార్డు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ లో భోజనం చేయడానికి వచ్చిన వారిని భోజనం బాగుందా లేదా సౌకర్యాలు ఎలా ఉన్నాయి పరిశుభ్రత ఎలా ఉంది వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్న క్యాంటీన్ లోనే భోజనం చేశారు.

# ప్రత్యేక పూజలో సుగవాసి ప్రసాద్ బాబు







**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 9:** శ్రావణమాసం 3వ శనివారం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 3వ శనివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శనివారం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ సంద ర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భం గా ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజే శారు. కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబుకి ఆలయ కమిటీ వాకా అన్నయ్య ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

# 'సయ్యార' కోసం అయినా వార్ ఆపొచ్చుగా...!

**- హృతిక్ రోషన్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రూపొందిన 'వార్ 2' సినిమా మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే**



హృతిక్ రోషన్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రూపొందిన 'వార్ 2' సినిమా మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కాబోతున్న వార్ 2 సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన నేపథ్యంలో సౌత్ ఇండియాలోనూ వార్ 2 కి భారీ హైప్ క్రియేట్ అయింది. వార్ 2 సినిమా ఖచ్చితంగా భారీ ఓపెనింగ్స్‌ను నమోదు చేయడం ఖాయం. పోటీగా కూలీ సినిమా ఉన్నప్పటికీ వార్ 2 కి ఉన్న స్టార్ కాస్ట్, బజ్ నేపథ్యంలో వందల కోట్ల ఓపెనింగ్స్‌ను మేకర్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే భారీ రిలీజ్‌ను ప్లాన్ చేశారని సమాచారం అందుతోంది. కూలీ వర్సెస్ వార్ 2 వార్ 2 సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు కొన్ని కారణాల వల్ల లేట్ అయ్యాయి. అయినా కూడా ఆగస్టులోనే సినిమాను విడుదల చేయాలి అనే పట్టుదలతో దర్శకుడు అయాన్ ముఖర్జీ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను స్పీడ్‌గా చేయించినట్లు సమాచారం. కూలీ సినిమా కోసం వార్ 2 సినిమా వాయిదా వేయాలని చాలా మంది కోరారు. సోషల్ మీడియా ద్వారానే కాకుండా ఇండస్ట్రీకి చెందిన వారు కూడా చాలా మంది వార్ 2 ను వాయిదా వేయవచ్చుగా అంటూ విజ్ఞప్తి చేశారు. కానీ యశ్ రాజ్ ఫిల్మ్స్ వారు వార్ ను వాయిదా వేసే ప్రసక్తే లేదని అన్నారు. కానీ ఇప్పుడు వారే వార్ 2 ను ఆగస్టు 14న విడుదల చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి నడుస్తున్న తమ సినిమాకు వార్ 2 వల్ల డ్యామేజీ అంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సయ్యార బాక్సాఫీస్ రిపోర్ట్ యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ నుంచి వచ్చిన రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'సయ్యార' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేస్తున్న విషయం తెల్సిందే. సయ్యార విడుదలైన నాలుగు వారాల తర్వాత వార్ 2 ను విడుదల చేయాలని యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ వారు ముందస్తు ప్లాన్ చేసుకున్నారు. సయ్యార సినిమా విషయంలో పెద్దగా నమ్మకం లేకుండానే మేకర్స్ విడుదల చేశారు. కానీ ఇప్పుడు సయ్యార సినిమా థియేటర్ లో భారీ వసూళ్లు రాబడుతూ దూసుకు పోతుంది. ఇప్పటి వరకు దాదాపుగా రూ.500 కోట్ల వసూళ్లను ఈ సినిమా రాబట్టినట్లు తెలుస్తోంది. మరో మూడు నాలుగు వారాల పాటు సయ్యార బాక్సాఫీస్ రన్ కి ఛాన్స్ ఉందని బాక్సాఫీస్ వర్గాల వారు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో వార్ 2 రాబోతున్న నేపథ్యంలో సయ్యార సినిమాను తొలగించాల్సిన పరిస్థితి నెలకొంది. సయ్యార తొలగించాల్సిందే వార్ 2 సినిమా విడుదల తేదీ విషయంలో చాలా కాలం క్రితమే నిర్ణయం తీసుకున్నారు. అయితే సయ్యార సినిమా ఎంత చేసినా కేవలం రెండు మూడు వారాల కంటే ఎక్కువగా థియేటర్‌లో ఉండటం సాధ్యం కాదని యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ వారు అనుకుని ఉంటారు. అందుకే సయ్యార విడుదలైన సరిగ్గా నాలుగు వారాల తర్వాత వార్ 2 విడుదల ఉండే విధంగా ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడేమో సయ్యార కి నాలుగు వారాల సమయం సరిపోవడం లేదు. ఇతర భాషల్లో సినిమాను చూస్తూనే ఉన్నారు. అంతే కాకుండా హిందీ వర్షన్ సైతం మరో రెండు మూడు వారాలు అయినా ఆడే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో వార్ 2 రావడం వల్ల మంచి వసూళ్లు వస్తున్న థియేటర్ నుంచి సయ్యార సినిమాను తొలగించాల్సి ఉంటుంది. అందుకే సయ్యార సినిమా కోసం అయినా వార్ 2 సినిమా విడుదల వాయిదా వేయచ్చు కదా అని కొందరు విజ్ఞప్తి చేస్తున్నారు. కానీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కనుక వార్ 2 సినిమా వాయిదా పడే అవకాశం లేనే లేదు.

# నాగ చైతన్య కోసం 10 కోట్ల సెట్!

**- యువ సామ్రాట్ నాగచైతన్య రెట్టించిన ఉత్సాహంతో కొత్త చిత్రాన్ని పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే**

యువ సామ్రాట్ నాగచైతన్య రెట్టించిన ఉత్సాహంతో కొత్త చిత్రాన్ని పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. 100 కోట్ల క్లబ్ లోకి అడుగు పెట్టిన చైతన్య కార్తీక్ దండుతో అంతకు మించిన భారీ సక్సస్ అందు కోవాలని కసితో పని చేస్తున్నాడు. ఇద్దరి కాంబినేషన్ లో ఓ మిస్టికల్ థ్రిల్లర్ భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. సినిమా కోసం ప్రత్యేకమైన సెట్లు ఎన్నో నిర్మించారు. స్టోరీ అంతా భారీ సెట్లను డిమాండ్ చేయడంతో అందుకు తగ్గట్టు సెట్టు నిర్మించి షూటింగ్ పూర్తి చేస్తున్నారు.

సిటీలో వివిధ ప్రాంతాల్లో చిత్రీకరణకు అనుగుణంగా పలు సెట్లు ఎన్నో నిర్మించారు. అన్నింటికన్నా? గుహ సెట్ ఇప్పటికే హైలైట్ అవుతుంది. నిధి అన్వేషణలో భాగంగా సాగే సన్నివేశాలు ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా చిత్రీకరించినట్లు యూనిట్ వర్గాల నుంచి లీకులందాయి. వాటిలో చైతన్య పెర్ఫార్మెన్స్ వైవిధ్యంగా ఉంటుందని...థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులు కొత్త అనుభూతికి లోనవుతారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా కోసం మరో భారీ సెట్ నిర్మిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. 10 కోట్ల బడ్జెట్ తో రామోజీ ఫిలిం సిటీలో మరో సెట్ నిర్మిస్తున్నారుట. గుహ సెట్ కు కంటున్యూటీ సన్ని వేశాలు కొన్నింటిని ఇందులో చిత్రీకరించనున్నారుట. వాటితో పాటు మరికొన్ని కొత్త సన్నివేశాలు ఇందు లో చిత్రీకరించనున్నారని చిత్ర వర్గాల నుంచి తెలిసింది. నాగచైతన్య సినిమాలకు సంబంధించి ఇన్ని భారీ సెట్ల నిర్మాణం అన్నది ఈ సినిమా కే చోటు చేసుకున్నట్లు కనిపిస్తుంది. గతంలో చాలా సినిమాల్లో సెట్ సన్నివేశాలున్నాయి. కానీ ఈ సినిమా లో సెట్ల కోసం కోట్ల రూపాయలు వెచ్చి స్తున్నారు. 10 కోట్లతో ఓ సెట్ నిర్మాణం అన్నది చైతన్య కెరీర్ లో ఇదే తొలిసారి.

ఈ సినిమాలో చైతన్య లుక్ కూడా డిఫరెంట్ గా ఉంటుంది. ఇప్పటికే పోనీ టెయిల్ లుక్ లో ఆకట్టుకుంటోన్న సంగతి తెలిసిందే. ఆఫ్ ది కెమారా లో లీకైన పిక్స్ ద్వారా విషయం అర్ధమవుతుంది. సినిమాకు సంబంధించి ఇంకా ఎలాంటి పిక్స్ రిలీజ్ చేయలేదు. చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చిన అనంతరం ప్రచారం పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది.





# భారత్ - పాక్ మ్యాచ్...
# ఎమిరేట్స్ క్రికెట్ నుంచి కీలక అప్ డేట్!

**- ఈ సందర్భంగా స్పందించిన సుభాన్ అహ్మద్... భారత్ - పాక్ మ్యాచ్ కు ఎలాంటి అంతరాయం ఉండదని చెబుతున్నా అని మొదలుపెట్టి... అయితే, దీనిపై అధికారిక హామీ ఇవ్వమంటే ఇప్పుడే ఇవ్వలేను అని అన్నారు**



ఇండియా -పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్... ఈ పదం ఒక కిక్కు, కొన్ని కోట్ల మందిని టీవీల ముందు కట్టేసే మత్తు అనే సంగతి తెలిసిందే. అయితే... పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఇకపై ఆ కిక్కు, అలాంటి మత్తుకు ఆస్కారం లేదనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కామెంట్లకు ఇటీవల జరిగిన 'ప్రపంచ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ'లో టీమిండియా ఛాంపియన్స్ బహిష్కరించడంతో బలపడింది. ఆ నిర్ణయంపై భారత క్రికెట్ అభిమానుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 9 నుంచి 'ఆసియా కప్' లో టీమిండియా బరిలోకి దిగాల్సి ఉంది. అక్కడ పాకిస్థాన్‌తో తలపడాల్సి ఉంది. అయితే... ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ మ్యాచ్ పై సందిగ్ధత నెలకొంది. ఈ సమయంలో ఎమిరేట్స్ క్రికెట్ అసోసియేషన్ నుంచి కీలక అప్ డేట్ తెరపైకి వచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో టీమిండియా ఆడబోతుందా లేదా అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ.. మరోవైపు, అంతర్జాతీయ వేదికలపై పాక్ తో ఆడేందుకు తాము ఎలాంటి అభ్యంతరం చెప్పబోమని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన నేపథ్యంలో.. దాయాదుల మధ్య పోరుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చని ఎమిరేట్స్ క్రికెట్ అసోసియేషన్ సీవోవో సుభాన్ అహ్మద్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన సుభాన్ అహ్మద్... భారత్ - పాక్ మ్యాచ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదని చెబుతున్నా అని మొదలుపెట్టి... అయితే, దీనిపై అధికారిక హామీ ఇవ్వమంటే ఇప్పుడే ఇవ్వలేను అని అన్నారు. ఇదే సమయంలో... వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ అనేది ప్రైవేట్ లీగ్ అని.. కాని, ఆసియా కప్ అంతర్జాతీయ జట్లు తలపడే టోర్నీ అని.. ఈ రెండింటికీ పోలికే లేదని అన్నారు. దీంతో మ్యాచ్ జరగొచ్చా అనే చర్చ మొదలైంది! యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఆసియా కప్ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో భారత్, పాక్ ఒకే గ్రూప్ లో తలపడుతున్నాయి. ఈ క్రమంలో... లీగ్ స్టేజ్ లోనే కాకుండా, పాయింట్ల పట్టిక ఆధారంగా సూపర్ 4 దశలోనూ మరోసారి ఈ దేశాల మధ్య పోరు జరిగే అవకాశం ఉంది! దీంతో... బీసీసీఐ తీరుకోబే నిర్ణయం ఆసక్తిగా మారింది. ఇక ఈ టోర్నీ టీ20 ఫార్మాట్ లో జరగనున్న సంగతి తెలిసిందే. టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహిస్తున్నాడు.

## సిరాజ్ మహా నారాజ్..
# తొలి సిరీస్ లోనే కెప్టెన్ పై గుర్రు

**-ముఖ్యంగా చివరి-ఐదో టెస్టులో సిరాజ్ పోరాటం అద్భుతం అనే చెప్పాలి. ఇప్పుడు బుమ్రాను మించిన పేసర్ గా సిరాజ్ ను అందరూ చూస్తున్నారు**



మొహమ్మద్ సిరాజ్... ఇంగ్లండ్ పర్యటన తర్వాత అతడి స్థాయి ఎక్కడికో వెళ్లిపోయింది... ఆరేళ్ల నుంచి టెస్టు జట్టులో ఉంటున్నా.. అంతకు కొన్నేళ్ల ముందే టి20, వన్డే జట్టులోకి వచ్చినా... టెస్టుల్లో విదేశాల్లో మంచి ప్రదర్శనలు చేసినా సిరాజ్ మొన్నటివరకు రెండో ప్రధాన బౌలర్ గానే చూశారు. అయితే, సహచర మేటి పేసర్ బుమ్రా అందుబాటులో లేని నేపథ్యంలో ఇంగ్లండ్ లో సిరాజ్ అలుపెరగని పోరాటం అందరికీ ఆకట్టుకుంది. ఐదుకు ఐదు టెస్టులు.. ఏకధాటిగా ఓవర్లు.. మొత్తం మీద 23 వికెట్లతో సిరీస్ టాపర్ గా నిలిచాడు సిరాజ్. ముఖ్యంగా చివరి-ఐదో టెస్టులో సిరాజ్ పోరాటం అద్భుతం అనే చెప్పాలి. ఇప్పుడు బుమ్రాను మించిన పేసర్ గా సిరాజ్ ను అందరూ చూస్తున్నారు. ఒద్దిక ఎక్కువే.. కానీ, ఆగ్రహమూ అధికమే.. ఆటో డ్రైవర్ కుమారుడైన సిరాజ్ కు తన మూలాలు తెలుసు. అందుకే, ఎంత ఎదిగినా ఒద్దికగా ఉంటాడు. తన వయసు వారైనా సహచరులను భాయ్ అనే పిలుస్తాడు. అయితే, మైదానంలో మాత్రం వందకు వంద శాతం ప్రదర్శన ఇవ్వడానికే ఇష్టపడతాడు. అంతెందుకు..? ఇటీవలి ఐదో టెస్టులో ఇంగ్లండ్ చివరి వికెట్ గా ఉన్న వోక్స్ ను అత్యంత తేలికగా రనౌట్ చేసే అవకాశాన్ని వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ జారవిడిచాడు. ఫీల్డింగ్ లో ఆలస్యంగా కదలడంతో మరో రనౌట్ మిస్ అయింది. ఆ సమయంలో సిరాజ్ తీవ్ర ఆగ్రహంగా కనిపించాడు. అభిమానులూ సిద్ధమా మొదటి సిరీస్ లోనే తానేంటో చూపాడు.. టీమ్ ఇండియాలోకి 2017లో టి20లకు, 2019లో వన్డేలకు ఎంపికయ్యాడు సిరాజ్. 2020-21 ఆస్ట్రేలియా టూర్ అతడికి మొదటి టెస్టు సిరీస్. అయితే, అప్పుడు రెగ్యులర్ కెప్టెన్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో కొన్ని మ్యాచ్ లకు దూరంగా ఉన్నాడు. దీంతో వైస్ కెప్టెన్ అజింక్య రహానే సారథ్యం వహించాడు. ఆ సిరీస్ లో సిరాజ్ మంచి ప్రదర్శన కనబరిచి తన ఎంపిక సరైనదే అని చాటాడు. కెప్టెన్ పైనే కోపం ఇక మన హైదరాబాదీనే భారత పేస్ దళపతి.. భవిష్యత్ కెప్టెన్ కూడా! 2020-21 ఆస్ట్రేలియా సిరీస్ లో సిరాజ్ అప్పటి కెప్టెన్ అజింక్య రహానే పైనే కోప్పడ్డాడంట. రహానే తనకు బంతిని ఆలస్యంగా ఇవ్వడం సిరాజ్ కు ఆగ్రహం తెప్పించిందట. ఈ విషయాన్ని రహానేనే స్వయంగా చెప్పాడు. ఇప్పటికీ అదే కోపం తనలో కనిపిస్తూ ఉంటుందని, అది తనలోని ఉత్తమ ప్రదర్శనను వెలుగులోకి తెచ్చేందుకే అని రహానే వివరించాడు. సిరాజ్ ను ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ అండర్సన్ తో పోల్చిన రహానే.. అతడిలాగానే సిరాజ్ కూడా తొలి బంతి నుంచే దూకుడు కనబరుస్తాడని తెలిపాడు. ఇంగ్లండ్ లో బుమ్రా లేకున్నా ఆ లోటు తెలియకుండా తన బాధ్యతను నెరవేర్చాడని కొనియాడాడు.

## మత పెద్దలతో పీస్ మీటింగ్



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 9:** రాయచోటిలో ఆగస్టు 10న జరగబోయే బీజేపీ సారథ్యం యాత్రను దృష్టిలో పెట్టుకొని శనివారం రాయచోటి పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులు బీజేపీ నాయకులు, ముస్లిం మత పెద్దలతో చర్చించారు. యాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ సాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాలుపడితే వారి మీద కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



**మదనపల్లె – సూర్య వాస్తవం, ఆగస్టు 9:** రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. పుంగనూరు మండలం, పైడి పల్లికి చెందిన కృష్ణప్ప కుమారుడు నాగరాజు(25) ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. సిటియం సమీపంలోని గుడిసివారిపల్లె లోని ఓ ఇంటికి పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళ్ళాడు. తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా బైపాస్ రోడ్‌లో అటుగా వచ్చిన పాలవ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థానికులు బాధితున్ని అదే పాలవ్యాను లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**



**డోన్– సూర్య వాస్తవం, ఆగస్టు 9:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ ఇంఛార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పులివెందుల మండలం, అచ్చవెల్లి గ్రామం, కానేపల్లి గ్రామం, ఎస్సీ కాలనీ, పోట్రా యిన్ పేట గ్రామాలలో ప్రచార కార్యక్రమం పాల్గొంటు హౌస్ విజిట్ చేశారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ కూటమి సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొకటిగా నేరవేరుస్తుందని, ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి మారెడ్డి లతారెడ్డి గారిని పోలింగ్ తేదీ:12.08.2025న సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, షరీఫ్, ప్రతాప్ రెడ్డి, మాబు, సోమేశ్వర రెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం

**కుప్పం – సూర్య వాస్తవం, ఆగస్ట్ 9:** అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ ఎన్జీవో హోమ్‌లో శనివారం ఆదివాసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను వారి హక్కులను పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఆదివాసీల సంస్కృతి పై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆదివాసీలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కుప్పం మునిసిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇంచార్జ్ కన్నన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం మాజీ ఎంపీటీసీ ఉమాపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, తెలుగుదేశం పార్టీ నాయకులు, మేధావులు పాల్గొన్నారు.



### మీ కోసం కాల్ సెంటర్

## 1100 సేవలను వినియోగించుకోండి

- ఈనెల 11వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 09 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణఈనెల 11వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసు కోవా లన్నారు. నోటీసులు, ఎండార్స్‌మెంట్‌ను వాట్సప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామ న్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్**



**రాయదుర్గం – సూర్య వాస్తవం, ఆగస్టు 9:** 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనాటి కాంగ్రెస్ వైభవాన్ని గుర్తుచేసుకొని మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చే విధంగా పాటుపడడానికి సిద్ధంగా ఉన్నామని యువకులే దేశానికి దిశా నిర్దేశం చేసే రోజు మున్ముందు ఉందని భగత్ సింగ్, రాజుగురు, సుదేవ్ వారి స్ఫూర్తి అలాగే ఇందిరమ్మ రాజీవ్ గాంధీ మరియు రాహుల్ గాంధీ ల వారి స్ఫూర్తి మమ్మల్ని ముందుకు తీసుకెళ్తుందని రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అనిల్ కుమార్ పిలుపునిచ్చాడు... రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ... యువతే దేశానికి పట్టుకొమ్మలని రాజ్యాంగ విరుద్ధంగా ముందుకెళ్తున్న ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలువరించాలంటే దేశ యువత నడుం బిగించాలని యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని అలాగే సువర్ణ భారతదేశాన్ని నిర్మించే క్రమంలో దేశ యువత అందరూ కదిలి రావాలని మరియు రాయదుర్గం నియోజకవర్గంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి యువజన కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలతో పాటు యువకులు కూడా ముందుండాలని యువకులే నాయకులై రాయదుర్గం కాంగ్రెస్ పార్టీకి దిశా నిర్దేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంలో రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వడ్డే జైన పార్టీ సీనియర్ నాయకులైన మంజు మైనారిటీ ప్రెసిడెంట్ బిలాల్ గౌని రాఘవేంద్ర రెడ్డి, యువ నాయ కులు అక్షయ్ పాల్గొన్నారు.




## నీతి, నిజాయితీ గల పేదల పార్టీ కాంగ్రెస్

**- అన్నమయ్య డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్**



**రాయచోటి–సూర్య వాస్తవం, ఆగస్టు 9:** ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో సభ్యుడుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూల భాస్కర్ పోటీ చేస్తున్నారు. గ్రామాలు, మండలం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహబూబ్ బాషా, మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ లతో కలిసి ఆయన ఒంటిమిట్ట మండల పరిధిలోని రాచ గుడిపల్లి,ఇబ్రహీంపేట, సాలాబాద్, లలో ఇంటింటి ప్రచారం చేపట్టి పూల భాస్కర్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ గతంలో పోటీ చేసిన వైసిపి, టిడిపి, నేతలు ఎటువంటి అభివృద్ధి చేసి చూపించారో అందరం చూశాం అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూల భాస్కర్ మాట్లాడుతూ గతంలో పోటీ చేసిన అభ్యర్థులు మళ్లీ అదే పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. అధికారంలో ఉన్నటువంటి పార్టీ కూడా సంవత్సర కాలం పూర్తయి పోయినా ముఖ్యమంత్రి అధికారంలో ఉండి కూడా ఒంటిమిట్ట మండలంలోని గ్రామాలకు ఏమీ ప్రయోజనం లేదన్నారు. మేము అధికారంలో ఉన్న పార్టీని అడుగుతున్నాం గతంలో ఉన్నటువంటి ప్రతిపక్షంలో ఒక జడ్పిటిసి సభ్యుడుగా ఎంత అవినీతి చేశాడో ఏ గ్రామానికి వెళ్ళి ప్రజలను అడిగితే చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల కోసం మేము నిజాయితీగా పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడతామని చెప్పారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డీసీసీ జనరల్ సెక్రెటరీ ఆఫీసుల్లా, యూసుఫ్, ఇర్ఫాన్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )